కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సమాజ అభివృద్ధిలో రవాణా రంగం కీలకం

- **రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

కోదాడ రూరల్, ఆగస్టు 5: సమాజాభివృద్ధిలో రవాణా రంగం కీలకపాత్ర పోషిస్తుందని, ఆ రంగానికి చెందిన లారీ యజమానులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల, నీటి పారుదలశాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని గుడిబండ రోడ్డులోని ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన 'కోదాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ 50వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లారీ యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రిని అసోసియేషన్ నాయకులు శాలువతో ఘనంగా సత్కరించారు. స్థానిక ఎమ్మెల్యే ఎన్. పద్మావతి కార్యక్రమంలో పాల్గొని సంబురాలను ప్రారంభించారు. కార్యక్రమంలో కోదాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కనగాల నాగేశ్వరావు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్టు చైర్మన్ షణ్ముగప్ప, సౌత్ ఇండియా మోటారు ట్రాన్స్ పోర్టు వైస్ ప్రెసిడెంట్ అరవింద్, అప్పాజీ, ఆంధ్ర, తెలంగాణ రాష్ర్టాల అధ్యక్షులు గోపాల్‌నాయుడు, అంజిరెడ్డి, రాష్ట్ర చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్, తూనం కృష్ణ, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, ఎంపీఐ జిలాని, ఆవుల రామారావు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ ఏర్పాటుకు కృషి

- **ఎమ్మెల్యే మందుల సామేల్**

కళాశాల కోసం భవనాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి, ఆగస్టు 5 : తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు ఇక్కడి ప్రజల చిరకాల కోరిక అని, దానిని నెరవేర్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రంలోని నెల్లిబండ రోడ్డులో ఉన్న వసతి గృహల భవనాల సముదాయంలో కాలేజీ నిర్వహించేందుకు వీలుగా సోమవారం ఇంటర్‌బోర్డు అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం 100 మందికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. రెండో విడుత గొర్రెల పంపిణీ చేపట్టాలని కోరుతూ జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఆయన వెంట అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పచ్చదనాన్ని పెంచాలి

- **ఎమ్మెల్యే పద్మావతీఉత్తమ్**
- **జిల్లా వ్యాప్తంగా 'స్వచ్ఛదనం-పచ్చదనం' ప్రారంభం**

కోదాడ రూరల్, ఆగస్టు5: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే ఎన్. పద్మావతీఉత్తమ్ పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించారు. పట్టణ పరిధిలోని కొమరబండ లేక్‌హౌస్ సమీపంలోని వనంలో మొక్కను నాటారు. అనంతరం మాట్లాడుతూ వాన కాలం సీజన్‌లో వ్యాపించే వ్యాధుల నివారణపై, కుక్కల బారి నుంచి ప్రజల ను రక్షించే విషయమై అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రంగా థియేటర్ సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర్‌రావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : లేక్‌హౌస్ వద్ద మొక్క నాటుతున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

తిరుమలగిరి: ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ

గ్రామ గ్రామాన అవగాహన ర్యాలీలు

చివ్వెంల : మండలంలోని బండలమీది చందుపట్లలో స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి కె. జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మానవహారం ఏర్పాటు చేశారు. స్వచ్ఛదనం-పచ్చదనం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేకాధికారి పద్మ, ఎంపీడీఓ ఖాజాఅజ్గర్‌అలీ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేరేడుచర్ల : స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి శివాజీనగర్ వరకు నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం ర్యాలీని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ అలక సరిత, కమిషనర్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

మోతె : మండల కేంద్రంతో పాటు రావిపహాడ్ గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం అవగాహన ర్యాలీని ఇన్‌చార్జి ఎంపీడీఓ ఆంజనేయులు ప్రారంభించారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, స్థానికులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని మున్సిపల్ చైర్‌పర్సన్ శాంగటి అనసూయ ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నాగారం : మండలంలోని డి.కొత్తపల్లి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీటీ షాహిన్‌బేగం, పంచాయతీ కార్యదర్శి కొమ్ము అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

నూతనకల్ : మండలంలోని వెంకేపల్లిలో నిర్వహించిన ర్యాలీని ఎంపీడీఓ సునీత ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంచడానికి సహకరించాలని ఆమె సూచించారు.

సూర్యాపేటను ప్రథమ స్థానంలో నిలుపాలి

- **మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ**

25వ వార్డులో చెత్తను తొలగిస్తున్న చైర్‌పర్సన్, సిబ్బంది

బొడ్రాయిబజార్, ఆగస్టు 5 : ఈ నెల 5 నుంచి 9 వరకు జరిగే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంతో సూర్యాపేట పట్టణాన్ని పరిశుభ్రతలో జిల్లాలోనే ముందుంచాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సోమవారం నిర్వహించిన ర్యాలీని స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఆమె ప్రారంభించారు. పట్టణంలోని 9, 25, 43,48వార్డుల్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని 48వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టి సూర్యాపేటను పరిశుభ్రమైన, పచ్చని పట్టణంగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, కౌన్సిలర్లు తాహేర్‌పాషా, ఆకుల కవిత, నామా అరుణ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మేళ్లచెర్వు: మానవహారంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

నేరేడుచర్లలో ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్

మద్దిరాల : ర్యాలీ నిర్వహిస్తున్న తాసీల్దార్ అమీన్‌సింగ్

మోతె : రావిపహాడ్‌లో ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

చివ్వెంల : చందుపట్లలో ర్యాలీతీస్తున్న అధికారులు, పంచాయతీ సిబ్బంది

ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌కు నీటి విడుదల

కోదాడ రూరల్, ఆగస్టు 5: మునగాల సమీపంలో సాగర్ ఎడమ కాల్వపై ఉన్న ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌కు సోమవారం ఎమ్మెల్యే పద్మావతీఉత్తమ్ నీటిని విడుదల చేశారు. అనంతరం గంగామాతకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎడమ కాల్వ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.

రైతుబీమాను సద్వినియోగం చేసుకోవాలి : డీఏఓ

అర్వపల్లి, ఆగస్టు 5 : రైతు రుణమాఫీ, రైతు బీమా పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి కోరారు. రామన్నగూడెం రైతు వేదికను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 7,860 రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. రైతురుణమాఫీ మొదటి విడుతలో 56,217 మంది రైతులకు రూ.282కోట్లు, రెండో విడుతలో 26,376 మంది రైతులకు రూ.250కోట్లు మాఫీ అయ్యాయని పేర్కొన్నారు. ఆయన వెంట ఏఓ మల్లారెడ్డి, ఏఈఓలు శోభారాణి, శ్వేత, రైతులు ఉన్నారు.

గ్రామాల్లో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి : ఐద్వా

బొడ్రాయిబజార్, ఆగస్టు 5 : గ్రామాల్లో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి కల్పించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సుందరయ్యనగర్‌లో ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఆమె వెంట ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ, జిల్లా కమిటీ సభ్యురాలు సృజన, మహిళలు ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డీఎంహెచ్‌ఓ

మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ కోటాచలం

నూతనకల్, ఆగస్టు 5 : వర్షాకాలంలో రోగాల బారిన పడకుండా ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎంహెచ్‌ఓ కోటాచలం సూచించారు. సోమవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగహన కల్పించారు. దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓ రాములునాయక్, సీహెచ్‌ఓ చరణ్‌నాయక్, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

నెమ్మికల్‌లో వ్యవసాయ విద్యార్థుల పర్యటన

సూర్యాపేట(ఆత్మకూర్.ఎస్), ఆగస్టు 5 : గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర లయోలా కళాశాల విజయవాడకు చెందిన బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు సోమవారం మండల పరిధిలోని నెమ్మికల్‌లో పర్యటించారు. వారు గ్రామీణ వ్యవసాయ విధానాల స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ చేసినట్లు కేవీకే ప్రోగ్రాం అసిస్టెంట్ ఆకుల నరేశ్ తెలిపారు. వ్యవసాయ విద్యార్థులు గ్రామస్తులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గాలను సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వై.రమణ, విలేజ్ స్పెషల్ ఆఫీసర్ బి.రాజేశ్, ఏఈఓ శివ, ఆశ వర్కర్లు, విద్యార్థులు చేతన్, వాసు, శాహుల్, సంజయ్, సాయిరాజ్, నజీర్‌లు పాల్గొన్నారు.

'వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

హుజూర్‌నగర్, ఆగస్టు 5 : వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ్‌నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సంఘం సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయ కార్మికులకు రూ.12వేల ఆర్థికసాయం, ఉపాధిహామీ పథకం పనిదినాల పెంపు వంటి హామీలను అమలు చేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి ఈ నెల 12న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు రెమిడాలరాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మతి స్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య

సూర్యాపేటటౌన్, ఆగస్టు 5 : చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జిల్లా కేంద్రంలోని చింతలచెరువు శివారులో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట మండలం పిన్నాయిపాలెం గ్రామానికి చెందిన ఉప్పల మురళి(26) వివాహం రెండేండ్ల క్రితం జరిగింది. ఆరు నెలలు బాగానే ఉన్న మురళి ఆ తర్వాత మానసిక సంతులనాన్ని కోల్పోయాడు. కుటుంబ సభ్యులు ప్రతి నెల ఎర్రగడ్డ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. సోమవారం ఉదయం పనికి వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి వెళ్లిన మురళి చింతలచెరువు గ్రామ శివారులో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఒరిజినల్ కార్ RC పోయినది

నర్సింగ్ శంకర్ S/o.నర్సింహ గ్రా||బొక్కమంతులపహడ్ (మం) నిడమనూరు, (జి) నల్లగొండ నివాసి యొక్క Four Whiler Maruthi Suzuki RC No.TS 05 FP 2555 బెజ్జికల్ నుండి త్రిపురారం ప్రయాణిస్తుండగా పోయినది దొరికినవారు సంప్ర||9000146333.

SSC, ఇంటర్ ఒరిజినల్ మెమోలు పోయినవి

నన్నెపంగ వెంకటరమణ D/o.బసవయ్య నాకు సంబంధించిన SSC, ఇంటర్ ఒరిజినల్ మెమోలు కొత్తగూడెం నుండి మిర్యాలగూడకు ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినవి. దొరికినవారు సంప్రదించండి. 9502746332.

WANTED

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

సీజనల్ వ్యాధులపై అవగాహన

తుంగతుర్తి, ఆగస్టు 5 : తుంగతుర్తిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం సీజనల్ వ్యాధులపై ఆరోగ్య విస్తరణ అధికారి తాడూరి వెంకన్న అవాహన కల్పించారు. దోమకాటువల్ల, ఆహారం కలుషితమైతే వచ్చే వ్యాధులపై, దోమల నివారణ చర్యలను వివరించారు. ప్రిన్సిపాల్ సంధ్యారాణి, హెల్త్ అసిస్టెంట్లు సోమన్న, యాదగిరి, చారి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అర్వపల్లి, ఆగస్టు 5 : మండల కేంద్రంలో ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదంలో మండల కేంద్రానికి చెందిన లింగంపల్లి శ్రీనివాస్(48) మృతి చెందాడు. శ్రీనివాస్ బైక్‌పై జనగాం రోడ్డు వైపు వెళ్తుండగా వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీనివాస్ 104 వాహన డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

నేరేడుచర్ల, ఆగస్టు 5 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో క్రీడాకారులకు సోమవారం శాంతిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు, ఆట వస్తువులను అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చందా సుధాకర్‌రెడ్డి, సభ్యులు జిన్నా రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం బట్టు మధు, పీడీలు యాదగిరి, మైసయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా వెంకటేశ్వర్లు

బొడ్రాయిబజార్, ఆగస్టు 5 : సీపీఐ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యుడిగా జిల్లా కేంద్రానికి చెందిన బూర వెంకటేశ్వర్లును నియమించినట్లు పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీపీఐ జిల్లా నిర్మాణ విస్తత కౌన్సిల్ సమావేశంలో ఆయనను నియమించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

రైతుల రుణాలను బేషరతుగా మాఫీ చేయాలి : సీపీఐ

నేరేడుచర్ల(గరిడేపల్లి) : ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతుల రూ.2 లక్షల రుణాలను బేషరతుగా మాఫీ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు అంబటి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ రుణమాఫీ వర్తింపజేయాలన్నారు. రేషన్‌కార్డుతో పాటు పలు నిబంధనలు విధించడం వల్ల రైతులు రుణమాఫీ కాక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

విద్యార్థులకు సైకిళ్లను అందిస్తున్న మాజీ సర్పంచ్ శిరీషా కొండారెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్, ఆగస్టు 5 : మండలంలోని వేపలసింగారం మాజీ సర్పంచ్ అన్నెం శిరిషాకొండారెడ్డి దంపతులు తన తండ్రి అన్నెం వెంకటరెడ్డి జ్ఞాపకార్థం మిట్టగూడెం ప్రాథమిక పాఠశాలకు చెందిన 10 మంది పేద విద్యార్థులకు సోమవారం సైకిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొప్పులసైదిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, కాంప్లెక్స్ హెచ్‌ఎం బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి గిరిజాకుమారి పాల్గొన్నారు.

దళిత మహిళ పై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను సస్పెండ్ చేయాలి

- **బీఆర్‌ఎస్ నాయకుడు రవికుమార్**

సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్

తిరుమలగిరి(తుంగతుర్తి), ఆగస్టు 5 : సైబరాబాద్ పరిధిలోని షాద్‌నగర్ పట్టణం అంబేద్కర్ కాలనీకి చెందిన మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్ర హింసలకు గురిచేసిన పోలీసులను విధుల నుంచి తొలగించాలని బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకులు తడకమల్ల రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోలీసులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. ఆయన వెంట మండల నాయకులు బొంగురు మల్లేశ్, బొజ్జ సాయికిరణ్, మధు, తడకమల్ల మల్లికార్జున్, గడ్డం నితిన్, బొంకూరి ప్రసాద్, బన్నీ ఉన్నారు.

ప్రైవేటు ఉపాధ్యాయులను సీఎం అవమానించడం సరికాదు

- **బీఆర్‌ఎస్ నాయకుడు నవీన్‌కుమార్**

మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకుడు నవీన్‌కుమార్

నేరేడుచర్ల, ఆగస్టు 5 : ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను అవమానించేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడడం సరికాదని బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం తక్షణమే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ప్రైవేటు ఉపాధ్యాయులు విజయ్, శంకర్, వేణు, సతీశ్‌రెడ్డి ఉన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న ఆర్‌ఎంపీలు

ఆర్‌ఎంపీ కుటుంబానికి ఆర్థికసాయం

నేరేడుచర్ల, ఆగస్టు 5 : ఇటీవల మృతి చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు శ్రీనివాస్‌రెడ్డి కుటుంబాన్ని సోమవారం ఆర్‌ఎంపీల సంఘం నాయకులు పరామర్శించారు. అనంతరం రూ. 31,300 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు భుజంగరావు, పిచ్చయ్య, జానయ్య, సైదావలి, సైదులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- **ఉద్యానవనశాఖ జిల్లా అధికారి నాగయ్య**

సమావేశంలో మాట్లాడుతున్న అధికారి నాగయ్య

సూర్యాపేట, ఆగస్టు 5 : జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా ఉద్యానవన అధికారి తీగల నాగయ్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో అధికారులు, డ్రిప్, ఆయిల్‌పామ్ కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా రైతులకు అందించే పథకాల లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 2500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందించే రాయితీలపై అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో ఉద్యాన వన శాఖ అధికారులు మహేశ్, కట్ట స్వాతి, ప్రదీప్, సూపరింటెండెంట్ నరహరి, నరేశ్, హరీశ్, శశి కుమార్ పాల్గొన్నారు.

క్రైస్తవుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి

- **జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు గోవర్దన్**

సమావేశంలో మాట్లాడుతున్న మీసాల గోవర్ధన్

బొడ్రాయిబజార్, ఆగస్టు 5 : క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు మీసాల గోవర్ధన్ కోరారు. సోమవారం స్థానిక క్రైస్ట్ చర్చిలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలు, పట్టణాల్లో క్రైస్తవుల శ్మశాన వాటిక కోసం, నియోజకవర్గ కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్స్‌కు సలం కేటాయించాలని డిమాండ్ చేశారు. పేద క్రైస్తవులకు ఇందిరమ్మ ఇండ్లు అందించాలని కోరారు. ఫెలోషిప్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాపర్తి సైమన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గౌరవాధ్యక్షుడు కాసర్ల శ్రావణ్‌కుమార్, సభ్యులు జోహర్‌పాల్, కొత్తపల్లి సెల్వి, గుండు సామేల్, సుదర్శనం, లాజర్‌నాయక్, అనిల్‌కుమార్, కరుణాకర్ పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ఊరేగింపు

ధ్వజస్తంభ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

నేరేడుచర్ల, ఆగస్టు 5 : నేరేడుచర్ల పట్టణంలో నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతిష్ఠించనున్న ధ్వజస్తంభాన్ని సోమవారం ఊరేగించారు. ధ్వజస్తంభాన్ని వరంగల్ నుంచి ప్రత్యేక వాహనంలో నేరేడుచర్లకు తీసుకురాగా దానిని ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఆలయ స్థలదాత కొణతం కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, చెరువు సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, కొణతం ఆదిరెడ్డి, యారవ సురేశ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న మలిదశ తెలంగాణ ఉద్యమ కారులు

బొడ్రాయిబజార్, ఆగస్టు 5 : తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు చలమల్ల నర్సింహ, కందుల రమేశ్ కోరారు. మలిదశ ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలిదశ ఉద్యమకారులకు ప్రభుత్వ పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మానిఫెస్టోలో ప్రకటించిందని, అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా తమను పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు దొండ శ్రీను, మీర్ అక్బర్, బారీఖాన్, మామిడిశెట్టి అంజయ్య, సికిందర్, వాల్మీకి సంజయ్, కట్టోజు గోపి, శంకర్, మార్త రవీందర్, గోవర్ధన్, పులుసు లింగరాజు, డాకూరి లింగయ్య పాల్గొన్నారు.